క్లుప్తంగా

'ఎస్‌బీఐటీ'లో ముగిసిన ప్రోగ్రాం..


ట్రైనర్‌ను సన్మానిస్తున్న చైర్మన్ కృష్ణ

ఖమ్మం సహకారనగర్: నగరంలోని ఎస్‌బీఐటీ కళాశాలలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం బుధవారంతో ముగిసినట్లు కళాశాల చైర్మన్ జి.కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ట్రైనర్ బోధిసత్వ కుందు అధ్యాపకులకు పలు అంశాలపై సూచనలు చేశారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జి.ధాత్రి, డైరెక్టర్లు శ్రీనివాసరావు, శివప్రసాద్, ప్రవీణ్, రవీంద్రబాబు, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ అమిత్ బింధాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో అన్నదానం

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని కాల్వొడ్డు నుంచి బైపాస్ రోడ్‌లో ఎఫ్‌సీఐ గోదాముల వద్ద ఉన్న శ్రీ బీరప్పస్వామి ఆలయంలో కురమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం శ్రీ లక్ష్మీ నారాయణస్వామి కల్యాణ మహోత్సవం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఖమ్మం అసెంబ్లీ ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, వైరా నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జ్ యర్రం బాలగంగాధర్ తిలక్ ప్రారంభించారు. పూజారి దయ్యాల నాగేశ్వరరావు, నగర బీసీ సెల్ అధ్యక్షులు బానాల లక్ష్మణ్, పత్తి రవి, కల్వకుంట్ల గోపాల్, బీరేశ్, రమేశ్, కురమ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

నియామకం


పంతులు

ఖమ్మం సహకారనగర్: తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా తేజావత్ పంతులు నియమించినట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండీ అబ్దుల్ హకీం తెలిపారు. పంతులు గతంలో జిల్లా అధ్యక్షుడిగా, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా పని చేశారు. పంతులు నియామకం పట్ల పలువురు డ్రైవర్లు అభినందనలు తెలిపారు.

పొంగులేటి గెలుపునకు కృషి చేసిన వారికి కృతజ్ఞతలు

నేలకొండపల్లి: శ్రీనివాసరెడ్డి గెలుపు కోసం కృషి చేసిన యాదవులు, కురుములకు డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ఫెడరేషన్ ఏర్పాటు చేసి అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో మల్లెబోయిన శ్రీనివాస్, బిమ్మిడి శ్రీనివాస్, చిలకల భూషయ్య, కె.నాగేశ్వరరావు, లింగయ్య, మీగడ లింగరాజు, మేకల శ్రీను, మన్నె నరేష్, సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

9న కార్తీక దీపోత్సవం..

రఘునాథపాలెం: మండలంలోని చిమ్మపుడిలో ఈనెల 9న కార్తీక దీపోత్సవం వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు గ్రామ ఉప సర్పంచ్ గుత్తా వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా ప్రణవానంద భారతి ప్రవచనాలు ఉంటాయని, రాష్ట్ర కన్వీనర్ అప్పల ప్రసాద్ పాల్గొంటారని, కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నగరంలో సినిమాలు

తిరుమల	యానిమల్
వినోద	యానిమల్
సాయిరాం	అథర్వ
ఆదిత్య	ఆదికేశవ
శ్రీనివాస	కాలింగ సహస్ర
సుందర్	బ్రీత్

- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	24	బచ్చలికూర	3
వంకాయ	36		10
బెండకాయ	40	పాలకూర	3
పచ్చిమిర్చి	56		20
కాకర	48	చుక్కకూర	3
బోడ కాకర	100		20
బీర	46	తోటకూర	3
దొండ	44		10
పొట్లకాయ	30	గోంగూర	2
చిక్కుడు	60		10
గోరుచిక్కుడు	40	మెంతికూర	2
క్యాబేజీ	20		10
క్యాలీఫ్లవర్	25	కొత్తిమీర	1
ఆలుగడ్డ	30		30
చామగడ్డ	46	పుదీన	1
క్యారెట్	40		20
క్యాప్సికం	50	-ఖమ్మం వ్యవసాయం	

నేలకొరిగిన కష్టార్జితం..


ముదిగొండ మండలం మేడేపల్లిలో నేలవాలిన వరి పొలాన్ని చూస్తూ దిగాలుగా కూర్చున్న రైతు

ఎడతెరిపి లేకుండా గత రెండు రోజుల పాటు జిల్లాను అతలాకుతలం చేసిన మిచాంగ్ తుపాన్ ధాటికి చేలల్లోని వరి పంట నేలవాలగా.. కల్లాల్లో ధాన్యం తడిసింది. బుధవారం వర్షం కొంత తెరిపినివ్వడంతో రైతులు పంట పొలాల బాట పట్టారు. ఈనేపథ్యాన నేల వాలిన వరిని నిలబెట్టడంతో పాటు కల్లాల్లో ఆరబోసిన ధాన్యం వద్ద ఉన్న నీటిని బయటకు పంపడం, తడిసిన ధాన్యం, మిర్చిని ఆరబెట్టే పనిలో నిమగ్నమయ్యారు. పలు చోట్ల ఈదురు గాలులకు ఇళ్లల్లోని చెట్లు విరిగిపడ్డాయి.

– సాక్షి నెట్‌వర్క్


కూసుమంచి: ముత్యాలగూడెంలో ఈదురుగాలులకు నేలకొరిగిన మిర్చి తోట


కామేపల్లి: నేలవాలిన వరిని చూపుతున్న మద్దులపల్లి గ్రామ రైతు


ఖమ్మంరూరల్: చింతపల్లిలో తడిసిన వరి ధాన్యాన్ని ఆరబెడుతున్న రైతు


ధనియాలగూడెంలో వరి కుప్పల వద్దకు చేరిన వర్షపునీటిని తొలగిస్తున్న రైతులు


రఘునాథపాలెం: సూర్యతండాలో కోతకు గురైన మిర్చి తోట


కామేపల్లి: తడిసిపోయిన పత్తి చేను


రఘునాథపాలెం: గణేశ్వరం సమీపంలో నీట మునిగిన వరి పంట


కూసుమంచి: లోక్యాతండాలో ఈదురుగాలులకు నేలకొరిగిన మొక్కజొన్న


నేలకొండపల్లి: చిన్నతండాలో నేలకొరిగిన వరిపంటను చూపుతున్న రైతులు


నేలకొండపల్లిలో విరిగి పడిన చెట్టు



రఘునాథపాలెం: చింతగుర్తిలో నీట మునిగిన వరి, మునిగిన పంటను చూపిస్తున్న రైతు

ప్రజలకు అందుబాటులో ఉండాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డీఓ గణేశ్

నేలకొండపల్లి: తుపాన్ వలన ఎలాంటి నష్టం జరగకుండా అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని ఖమ్మం ఆర్‌డీఓ జి.గణేశ్ ఆదేశించారు. మండలంలోని చెరువుమాధారం, నేలకొండపల్లి తదితర గ్రామాల్లో తడిసిన పంట పొలాలను బుధవారం పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తుపాన్ ప్రభావం తగ్గే వరకూ అన్ని శాఖల అధికారులు గ్రామాల్లోని ప్రజలకు అందుబాటులో ఉండి అప్రమత్తం చేయాలని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. డివిజన్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని, రైతులు అప్పటి వరకు పంటను కాపాడుకోవాలని సూచించారు. చెరువుమాధారంలో గోడ కూలి దంపతులు మృతి చెందిన ఘటనపై వివరాలు సేకరించారు. పూర్తి స్థాయిలో విచారణ నిర్వహించి వారికి తగిన న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అను రాధాబాయి, డిప్యూటీ తహసీల్దార్ ఇమ్రాన్, మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్లు మధుసూదన్‌రావు, మాధవిలు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం


మాట్లాడుతున్న మల్లిబాబుయాదవ్


కామేపల్లి : బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి శూన్యమని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకుందామని డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పండితాపురం గ్రామంలో బండిపాడు, రుక్కితండ, రాయిగూడెం గ్రామాలకు చెందిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇల్లెందు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోరం కనకయ్య గెలుపునకు కృషి చేయడమే కాక భారీ మెజార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం తండాలను పంచాయతీలుగా గుర్తించడం తప్ప అభివృద్ధి చేయలేదన్నారు. ఖమ్మం, పాలేరు ఎమ్మెల్యేలు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో గ్రామాలను ప్రగతి పథంలో తీర్చిదిద్దుకుందామని తెలిపారు. బీఆర్‌ఎస్ పార్టీ సానుభూతిపరులు ఆవేశంతో దాడులకు పాల్పడే అవకాశం ఉందని, అలాంటి వాటికి అవకాశం ఇవ్వొద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధరావత్ హరిచంద్రు, కొప్పుల వెంకన్న, పరిమిశెట్టి సాంబయ్య, ఉబ్బని రాములు, చిన్నబోయన సత్యం, కోట పెద్దరాజు, లకావత్ రాములు, బానోత్ దేవ్‌సింగ్, దాన్య, అశోక్, కానబోయిన భిక్షం, గుగులోత్ బాసు, లాల్‌సింగ్, కుర్సం రవి, ముత్తబోయిన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు చర్యలు తీసుకోవాలి

నేలకొండపల్లి: మిచాంగ్ తుపాన్ నేపథ్యాన ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని నేలకొండపల్లి ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రచ్చా శ్రావణ్‌కుమార్ సూచించారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షంలో తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురుగునీరు నిల్వ ఉండకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో వైద్యాధికారి నాగమణి, సీహెచ్‌ఓ దుర్గ, హెచ్‌ఈఓ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

గుండెపోటుతో సీనియర్ కాంగ్రెస్ నాయకుడి మృతి..


షేక్ గోరెమియా (ఫైల్)

తిరుమలాయపాలెం: మండలంలోని గోల్‌తండా శివా రు జింకలగూడెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు షేక్ గోరేమియా(80) బుధవారం గుండెపోటుతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ ఫోన్‌లో కుటుంబ సభ్యులను ఓదార్చగా.. జెడ్పీటీసీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్ గోరెమియా భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతుడికి కుమారుడు కరీం ఉన్నారు.

మాజీ సర్పంచ్..


తమిర జోగిరెడ్డి (ఫైల్)

తిరుమలాయపాలెం: మండలంలోని పాతర్లపాడు మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తమిర జోగిరెడ్డి(80) బుధవారం గుండెపోటుతో మృతిచెందాడు. మృతుడికి భార్య వెంకటమ్మ, కుమార్తె వెంకటలక్ష్మి, కుమారులు శ్రీనివాసరెడ్డి, పాపిరెడ్డి ఉన్నారు. జోగిరెడ్డి మృతి పట్ల సర్పంచ్ రామ్మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తమిర వెంకటరెడ్డి కాంగ్రెస్ నాయకులు జడల నగేశ్‌గౌడ్, బాజా సత్యనారాయణ తదితరులు నివాళులర్పించి సంతాపం ప్రకటించారు.

మాజీ ఎంపీటీసీ..


గోకినేపల్లి కొండల్ (ఫైల్)

ఖమ్మంరూరల్: మండల పరిధిలోని ఆరెంపుల గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ గోకినేపల్లి కొండల్(56) గుండెపోటుతో బుధవారం మృతి చెందాడు. టీడీపీ నుంచి ఎంపీటీసీగా 2012లో గెలిచిన కొండల్ ఇప్పటి వరకు టీడీపీలోనే కొనసాగుతూ ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించారు. ఈనేపథ్యంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి గెలుపొందడంతో గ్రామంలో జరిగిన విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న ఆయన ఒక్కసారిగా కుప్పకూలిపోవడంతో ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. కొండల్‌కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

అనారోగ్యంతో శతాధిక వృద్ధుడు..


సీతారాములు (ఫైల్)

నేలకొండపల్లి: మండలంలోని మంగాపురంతండా మాజీ సర్పంచ్, శతాధిక వృద్ధుడు ఇస్లావత్ సీతారాములు (100) అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. మంగాపురంతండాలో మూడు పర్యాయాలు సర్పంచ్‌గా పని చేసి గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషించడంతో పాటు ఈ ప్రాంతంలో కాంగ్రెస్ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేశారు. ఆయనకు ముగ్గురు కుమారులు, కుమార్తె ఉన్నారు. మృతదేహాన్ని చెరువుమాధారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, విద్యుత్ సంస్థ డీఈఈ డి.కోటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు భూక్యా సీతా, తేజావత్ కోటేశ్వరరావు, ధీరావత్ బాలాజీ, నరేష్, గోబ్రియా తదితరులు సందర్శించి నివాళులర్పించారు. ఈనేపథ్యంలో పాలేరు శాసనసభ్యుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఫోన్ ద్వారా బాధిత కుటుంబానికి సంతాపం ప్రకటించారు.

మిచాంగ్ మిగిల్చిన నష్టం

తుపాన్ ప్రభావానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారులు

వేయి ఎకరాల్లో వరి పంట నష్టం..


కామేపల్లి: నేలవాలిన వరి పంటను పరిశీలిస్తున్న ఏడీఏ అజ్మీరా శ్రీనివాసరావు, తదితరులు

కామేపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో ఖమ్మం డివిజన్ ఏడీఏ అజ్మీరా శ్రీనివాసరావు, ఏఓ భూక్యా తారాదేవి వరి పొలాలను పరిశీలించారు. ఈనేపథ్యంలో మండలంలో సుమారు వెయ్యి ఎకరాల్లో వరి పంట దెబ్బతిన్నదని వ్యవసాయాధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. పొలాల్లో నిలిచిన నీటిని ఎప్పటికప్పుడు బయటకు పోయేలా చూసుకోవాలని, నేలకొరిగిన వరి మొదలపై ఉప్పు ద్రావణంతో పిచికారీ చేయడం వల్ల మొలకలు రాకుండా నివారించుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ప్రతిభ, ఉష, మహేశ్, జగదీశ్వర్, చంద్రకళ, రైతులు పాల్గొన్నారు.

మిర్చి తోటల పరిశీలన..


కూసుమంచి: మిర్చి తోటను పరిశీలిస్తున్న ఉద్యానవన శాఖ అధికారి అపర్ణ

కూసుమంచి: మిచాంగ్ తుపాన్ వల్ల మిర్చి తోటకు నష్టం వాటిల్లిగా బుధవారం పాలేరు ఉద్యానవన శాఖ అధికారిణి పి.అపర్ణ దెబ్బతిన్న తోటలను పరిశీలించి రైతులకు తగు సూచనలు అందించారు. ఈదురు గాలులకు పడిపోయిన మిరప మొక్కలకు కర్రలను ఊతంగా కట్టి నిలబడేలా చూసుకోవాలన్నారు. వర్షాలకు ఏమైనా తెగుళ్లు వ్యాపించినట్లయితే కాపర్, బ్లైటాక్స్, 13.0.45 లాంటి మందులను పిచికారీ చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో 4,602 హెక్టార్లలో మిర్చి సాగుచేయగా.. కొంతమేర తోటలు వర్షానికి దెబ్బతిన్నాయని ఉద్యానవనశాఖ అధికారిణి తెలిపారు.

వ్యవసాయ పనులు ఆపాలి..


తిరుమలాయపాలెం: మహ్మదాపురంలో వరిని పరిశీలిస్తున్న ఏఓ సీతారాంరెడ్డి

తిరుమలాయపాలెం: ఎడతెరిపిలేని వర్షం కురుస్తుండడంతో రైతులు విత్తనాలు వేయడం, మందులు పిచికారీ చేయడం, ఎరువులు చల్లడం, వరి కోతలు చేపట్టడం వంటి వ్యవసాయ పనులను తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలని మండల వ్యవసాయాధికారి నారెడ్డి సీతారాంరెడ్డి సూచించారు. బుధవారం మిచాంగ్ తుపాన్ ప్రభావంతో మండలంలోని మహ్మదాపురం, బీరోలు తదితర గ్రామాల్లో నష్టపోయిన వరి పంటలను పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వరికోత చేపట్టిన రైతులు ధాన్యాన్ని టార్పాలిన్ పట్టాలు కప్పి భద్రపరచుకోవాలని, ఒకవేళ ధాన్యం తడిచినట్లయితే లీటర్ నీటికి 50 గ్రాముల చొప్పున ఉప్పును కలిపి పిచికారీ చేయాలని, తద్వారా గింజలు మొలకెత్తకుండా ఉంటాయని సూచించారు. స్మార్ట్ ఫోన్ వాడే రైతులందరూ గూగుల్ ప్లే స్టోర్లో అందుబాటులో ఉన్న దామిని యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవడం ద్వారా పిడుగు పడే అవకాశం ఉన్న ప్రదేశాలను ముందుగానే గమనించవచ్చన్నారు. అంతేకాక పిడుగుపాటు సమయాన చెట్లకింద ఉండరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు పి.వేదిత, రచన, ఆసియా, ప్రదీప్, నవనీత, ఈశ్వరి బాలకృష్ణ పాల్గొన్నారు.

రేపు మరోమారు పరిశీలన..

రఘునాథపాలెం: మండలంలోని పలు గ్రామాల్లో తుపాన్ ప్రభావానికి దెబ్బతిన్న పొలాలను బుధవారం వ్యవసాయశాఖ ఏడీఏ శ్రీనివాసరావు, ఏఓ భాస్కర్‌రావు తదితరులు పరిశీలించి వాటిని రక్షించుకోవడానికి చేపట్టాల్సిన చర్యలు రైతులకు వివరించారు. మండలంలో ఇప్పటి వరకు 1,737 ఎకరాల్లో వరి, 50 ఎకరాలకుపైగా మొక్కజొన్న, 750 ఎకరాలకుపైగా మిరతోటల్లో నష్టం జరిగినట్లు గుర్తించినట్లు తెలిపారు. గురువారం నాటికి పరిస్థితి పరిశీలించి మరోసారి పరిశీలన చేస్తే మొత్తం నష్టం వివరాలు సమగ్రం వస్తాయని అధికారులు చెపుతున్నారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్..

ఘనంగా అంబేడ్కర్ వర్ధంతి వేడుకలు

అణగారిన వర్గాల ఆశాజ్యోతి, అంటరానితనంపై అలుపెరగని పోరాటం చేసిన యోధుడు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్. అంబేడ్కర్ వర్ధంతి వేడులకు మండలాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు ఆయా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో అంబేడ్కర్ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన జాతికి అందించిన సేవలు కొనియాడాలని, ఆయన అడుగుజాడల్లో నడవాలని పలువురు వక్తలు సూచించారు.

– సాక్షినెట్‌వర్క్


ఖమ్మం లీగల్: బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నివాళులర్పిస్తున్న న్యాయవాదులు


ఖమ్మం సహకారనగర్: టీఈజప ఆధ్వర్యంలో..


తిరుమలాయపాలెం: ఎంపీడీఓ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఎంపీపీ మంగీలాల్


ఖమ్మం మామిళ్లగూడెం: నినాదాలు చేస్తున్న ఎంబీసీ మైనారిటీ నాయకురాలు షేక్ షకీనా


ఖమ్మంవన్‌టౌన్: పార్టీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు


ఖమ్మం రాపర్తినగర్: పూలే అంబేడ్కర్ అధ్యాయన వేదిక ఆధ్వర్యాన నివాళులర్పిస్తున్న నాయకులు


కామేపల్లి: పొన్నేకల్ గ్రామంలో ..


ఖమ్మంఅర్బన్: 6వ డివిజన్ ప్రశాంతినగర్‌లో..

వాన ఆగిందోచ్..!

వాతావరణం చల్లబడడంతో క్రికెట్ వైపు మొగ్గు

ఖమ్మం సహకారనగర్: మిచాంగ్ తుపాన్ ప్రభావంతో రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంస్థలకు మంగళ, బుధవారాల్లో రెండు రోజుల పాటు సెలవులు ప్రకటించింది. అయితే మంగళవారం రోజంతా వర్షం కురియడంతో ఎవరూ బయటకు రాలేదు.. కానీ బుధవారం ఉదయం నుంచి కొంత తెరపునివ్వడంతో పెద్దలు మాదిరిగానే విద్యార్థులు సైతం బయటకొచ్చి ఆటలు ఆడారు. అందులో భాగంగా నగరంలోని నయాబజార్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో పలువురు విద్యార్థులు జూనియర్లు, సీనియర్లు గ్రూపులుగా ఏర్పడి క్రికెట్ ఆడి సందడి చేశారు.


క్రికెట్ ఆడుతున్న విద్యార్థులు